# మన దేవుడు సన్మార్గసంబంధి

ఇంతవరకు దేవుని గూర్చిన మన పఠనంలో, ఆయన సర్వవ్యాపియై ఉన్నవాడని సర్వము నెరిగినవాడని, సర్వశక్తుడని, సృజియించువాడని, చరిత్రకు సంబంధియని మనం కనుగొన్నాం. ఈ గుణములన్నియు మనమీద తమ ప్రభావాన్ని కనుపరచుతున్న వనియు కనుగొన్నాం. మనము ఏ దేవుని గూర్చి చదువుతున్నామో ఆయన లేకుంటే మన ఉనికియే లేదు. "మనమాయనయందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగి యున్నాము ..." (అపొ. 17:28). మన దేవుడు సమీపంగా ఉన్నాడు. బలవంతుడైయున్నాడు మరియు ప్రేమతో గ్రహించగలవాడైయున్నాడు. ఆయన మనకు కావలసినవాటినిచ్చాడు, మనలను నడిపించాడు. దీనియంతటికిని, మరి యింకా ఎక్కువైన దానికిని ఆయనకు మనం కృతజ్ఞత కలిగియుండాలి.

మన క్షేమం కొరకు చాలా ప్రాముఖ్యమైన మరియొక లక్షణాన్ని మనం ఆలోచింప వలసియుంది. దేవుని గూర్చి మనం పఠించిన లక్షణములన్నియు, ఆయన సన్మార్గ సంబంధి కాకున్నట్టయితే, మనలను పరితాపకరమైన వింతయైన స్థితికి నడిపించి యుండేవే. దేవుని సన్మార్గం మీద ఇక్కడ జీవితం యొక్కయు, మన నిత్యగమ్యం యొక్కయు క్షేమం ఆధారపడింది అని చెప్పడం అత్యధికంగా మాట్లాడడమేమీ కాదు. అందువలన ఈ అత్యున్నతమైన గుణ లక్షణాన్ని శ్రద్ధతో చదువుదాం.

## స్థిరపరచబడిన సత్యం

పరిపూర్ణమైన సన్మార్గంలో ఉండడమంటే పరిపూర్ణమైన పరిశుద్ధుడైయుండడమే. పరిపూర్ణమైన పరిశుద్ధత అంటే, సన్మార్గంగాను ఆత్మసంబంధంగాను పరిపూర్ణతయై ఉన్నది. ఇది కేవలం దేవుని గూర్చి మాత్రమే చెప్పబడగలదనుకో. దేవుని పరిశుద్ధతను భూమిమీదను పరలోకమందును స్థాపించేవాటిని అనేకములను బైబిలు కలిగియుంది. ఈ క్రింది ఉదాహరణలను ఆలోచించు.

తన కుమారుని జననములో పాలుపొందిన మరియ ఆనంద గానము చేయసాగింది: "సర్వ శక్తిమంతుడు నాకు గొప్ప కార్యములను చేసెను ... ఆయన నామము పరిశుద్ధము" (లూకా 1:49).

అపొస్తలుడైన యోహాను యెదుట పరలోక దృశ్యము తెరువబడగా, దేవుని సింహాసనము మనుష్యులు దేవదూతలచే ఆవరింపబడి ఉన్నట్టు అతడు చూచాడు. "భూతవర్తమాన భవిష్యత్కాలములలో ఉండు సర్వాధికారియు దేవుడునగు **ప్రభువు** పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, అని మానక రాత్రింబగళ్లు ఆ జీవులు" చెప్పుతున్నాయి (ప్రకటన 4:8బి). ఆ "జీవులు" సింహాసనాసీనుడైనవానికి మహిమయు

ఘనతయు ఆరోపిస్తున్నాయి. వారితో పాటు శాశ్వతుడైన వానిని స్తుతించడంలో ఏకమై, “ఆ సింహాసనమునందు ఆసీనుడైయుండి యుగయుగములు జీవించుచున్న వానికి మహిమయు, ఘనతయు, కృతజ్ఞతాస్తుతులును కలుగునుగాకని ఆ జీవులు కీర్తించు చుండగా, ఆ యిరువది నలుగురు పెద్దలు సింహాసనమునందు ఆసీనుడై యుండు వాని యెదుట సాగిలపడి, యుగయుగములు జీవించుచున్నవానికి నమస్కారము చేయుచు – **ప్రభువా,** మా దేవా, నీవు సమస్తమును సృజించితివి; నీ చిత్తమునుబట్టి అవి యుండెను; దానిని బట్టియే సృజింపబడెను గనుక నీవే మహిమ ఘనత ప్రభావములు పొంద నర్హుడవని చెప్పుచు తమ కిరీటములను ఆ సింహాసనము ఎదుట వేసిరి” (ప్రకటన 4:9–11). “పరలోకము యొక్క దృష్టిలో,” లోక సృష్టికి ముందుగానే దేవుడు పరిశుద్ధుడై యున్నాడు. సర్వము నెరుగుట, సర్వశక్తిగలిగి యుండడం అనేది ఎలాగు ఆయన స్వభావమో, అలాగే పరిశుద్ధుడై ఉండడం ఆయన స్వభావం.

మరల, “పరలోక దృశ్యము” పరమందున్న దేవుడు అత్యున్నతమైన సింహాసనము నందు ఆసీనుడైయుండుటయు, సెరాపులు ఆయన సింహాసనము యెదుట, “సైన్యముల కధిపతియగు యెహోవా, పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు; సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది అని గొప్ప స్వరముతో గాన ప్రతిగానములు చేయు చుండిరి” (యెషయా 6:1–3).

“పరలోకంలోను భూమిమీదను దేవుని పరిశుద్ధత” ఆయన సృష్టికి సంబంధించి నట్టుగా ఈ దృశ్యాలు నొక్కి చెప్పుతున్నాయి. ఆయన మహిమ ఘనత పొందనర్హుడు, ఎందుకంటే ఆయన సమస్తమును సృష్టించినవాడు. గనుక, ఆయన సృష్టి పరిశుద్ధత యొక్క పరిధిచేత కిరీటం ధరింప చేయబడిందని చెప్పవచ్చు. శక్తి, సౌందర్యము, క్రమము ఉన్నట్టే సృష్టిలో ఈ సన్మార్గ లక్షణమును కూడా కనుగొనగలము.

## సత్యం విధించబడింది

సృష్టిలోను, చరిత్రలోను మనకొరకు దేవుని సంబంధమును చర్చించిన పిమ్మట, మనకొరకు దేవుని సన్మార్గ సంబంధాన్ని గూర్చి మనం యిప్పుడు తెలుసుకుందాం. దేవుడు (సృష్టిలో) ఆరంభించినవాడు మరియు మన జీవిత చరిత్రల్లోను నిరంతరం కొనసాగించేవాడు. ఆయన పూర్ణంగా పరిశుద్ధుడైయున్నందున, నరులుకూడా సత్ప్రవర్తనగల వ్యక్తులుగా జీవింప ఎదురు చూస్తున్నాడు. అలా ఎదురు చూడడం సరియైనది. మనము సన్మార్గ సంబంధులముగా సృజింపబడ్డాం. పతనానికి ముందు స్త్రీ పురుషుల స్థితి అట్టిదే. వారును దేవునివలె పరిశుద్ధులైయున్నందున వేరైన సహవాసం కలిగియుండేవారు. ఏదియెలాగున్నా, వారు పాపము చేసిన తరువాత, వారు భయపడ్డారు. సిగ్గుపడ్డారు. వారి మొదటి స్థితి వెళ్లిపోయింది. అది జగమెరిగిన యథార్థమేనని మన మందరం తలంచుతాం:

... అయినప్పటికి నాకు తెలుసు, నేనెక్కడికి వెళ్లినా, అక్కడ భూమిమీదనుండి మహిమ గతించిపోయింది.[1]

ఒకప్పుడు పవిత్రంగా ఉన్నది యిప్పుడు కళంకమయ్యింది.

దేవునివైపు తిరిగి మరోసారి ఆయన పరిశుద్ధతలో పాలుపొందవలసిందిగా దేవుని ప్రజలు పిలువబడ్డారు: "నేను మీ దేవుడనైన యెహోవాను; నేను పరిశుద్ధుడను గనుక మీరు పరిశుద్ధులై యుండునట్లు మిమ్మును మీరు పరిశుద్ధపరచుకొనవలెను" (లేవీయ. 11:44ఎ). వారు తిరిగి తన యొద్దకు రావాలనే దేవుని కోర్కె ఆయన సహాయముతో పరిశుద్ధ జీవితాలు జీవించడం సన్మార్గం మీదనున్న గొప్ప బైబిలు బోధకు వివరణ నిస్తుంది. సన్మార్గంలో జీవించవలసిన బాధ్యతకు దేవుని పరిశుద్ధత ఆధారమైయుంటుంది. మనం జీవించవలసిన మార్గాన్ని ఆయన ఉత్తరువు చేశాడు. అందువలన, (oughtness) "వలయును" అనేది మన జీవితాలకు సంబంధించినదిగా అయ్యింది. ఆయనచే మనం అంగీకరించబడాలంటే మన సన్మార్గము ఆయన ఉపదేశానికి అనుగుణ్యమైనదై యుండాలి.

మనము ఏమైయుండవలెను ("వలయును") అనేది మనస్సాక్షిపై ఆధారపడి నిర్ణయించేదై ఉండకూడదు. మనస్సాక్షికి అప్పీల్ చేయడం ఘనమైన అప్పీలే కాదనలేదు. అయినప్పటికి, మన వ్యక్తిత్వంలోని మిగిలినవి ఏలాగో అలాగే మన మనస్సాక్షి కూడా పాపపు ప్రసన్నత క్రింద పడిపోయి ఉంది. అందును బట్టి మన మనస్సాక్షి లోపముతో కూడినదై ఉంది. ఒకవైపు మనం ఎన్నడు మన మనస్సాక్షిని మీరి పోకూడదు, మరోవైపు మనస్సాక్షి యెన్నడు మన అంతిమ మార్గదర్శియై ఉండకూడదు. దేవుని ఆజ్ఞలు మాత్రమే మనకు మార్గదర్శియై ఉండాలి, మన మనస్సాక్షికిని, మనస్సుకును అవి సమాచార మందించేవైయుండాలి. అంటే మన సన్మార్గము యొక్క ముఖ్యాభిప్రాయం దేవుని వాక్యం మీదనే ఆధారపడియుండాలే తప్ప, మన అనుకూలమైన అభిప్రాయం మీద ఆధారపడి యుండకూడదు.

మన సన్మార్గ (సూత్రాలు) పరిమాణాలు న్యాయమైన విధానంలో మరెక్కడా కనుగొనలేము. ఉదాహరణకు, అధికారం లేక శక్తి మన సన్మార్గానికి ఆధారమని చెప్పలేం. దేశముల మధ్య లేక వ్యక్తుల మధ్య బలం (మైట్) రైట్ చేయదని మనకు తెలుసు.

కోరుకున్న దానిని అది సాధించడానికి పని చేసినందుననే ఏదో యొకటి సన్మార్గం కాదని మనకు తెలుసు. ఇది నిజమే అయితే, రెండవ ప్రపంచ యుద్ధంలో లక్షలకొలది మంది ప్రాణాలు నాజీలచే హతమార్చబడడం సన్మార్గమైయుండాలి. ఆ మారణహోమము కోరుకున్న పని సాధనలో నడుపబడిందే, కాని అది సన్మార్గం కాదు. కోరుకున్న లక్ష్యాన్ని సాధించడంలో ఉపయోగించేది ఏదైనా సన్మార్గంగా ఎంచబడినట్లయితే, లోకవ్యాప్తంగా కోట్లకొలది ప్రాణాలను ఎబార్షన్ ద్వారా బలిగొనడం (ప్రతి సంవత్సరం 1,500,000 ప్రాణాలు) సన్మార్గమైయుండాలి.[2] అవునా?

"సంగతులు అలాగే జరుగుతున్నందుననే" ఏదో యొకటి సన్మార్గమైయుండదు. మనం పరిపూర్ణమైన లోకంలో జీవించుతున్నట్టయితే, స్వభావ సిద్ధంగా ఏది కలుగుతుందో అది పరిపూర్ణమై యుంటుంది. నరులు అపరిపూర్ణులుగాను, పాపులుగాను మారిపోయి

నందున, మన సహజమైన ఇష్టము లేక యిచ్చ నిజమైన సన్మార్గానికి ఆధారమైయుండదు. అది అలాగే అయ్యున్నట్టయితే, దోపిడి అలార్మ్స్, సెక్యూరిటీగార్డ్సు, లాక్‌డ్ డోర్స్ – లేక నేరస్థులచేత నింపబడిన చెరసాలల సంగతి ఏమి? బలమే (మైట్) రైట్ అయ్యుండ నవసరంలేదన్న సంగతి మనమందరం గ్రహించగలిగాం. మరియు పనికి వచ్చేదేదైనా సన్మార్గం కాదని చూచాం. నిజమైన సన్మార్గం "సహజంగా వచ్చే" ఏరియాని పతనమైన లోకం చూపలేదు. దానికొరకు మనం యింకా ఎక్కడో చూడాలి.

దేవుని స్వభావం ఆయన పరిశుద్ధతలో అత్యధికంగా ప్రత్యక్షపరచబడింది. ఆయన పరిశుద్ధత మన సన్మార్గ జీవితాలకు పునాదియు మార్గదర్శియునైయున్నది."మీరు పరిశుద్ధులై యుండవలెను. మీ దేవుడనైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను" (లేవియ 19:2బి) అనే పాత నిబంధన ప్రతిపాదన స్పష్టంగాను, తప్పులేనిది గాను స్పష్టమౌతుంది. ఇది క్రొత్త నిబంధనలో కూడా మార్మోగుతుంది: "మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడైయున్న ప్రకారము మీరును సమస్త ప్రవర్తనయందు పరిశుద్ధులై యుండుడి" (1 పేతురు 1:15). ఎవరి సన్మార్గపు పరిపూర్ణత, మన సన్మార్గానికి ఆధారమైయుందో ఆ దేవునివైపు, మనం చూద్దాం. మనం ఎలా రైటైయుండాలో ఎలా రైట్ జరిగించాలో ఆ దేవుని మనం బైబిల్లో కనుగొంటాం. ఎందుకంటే ఆయన రైట్.

మనం ఎలా "ఉండాలి"? మనం ఎలా ఉండాలో దేవుడు ప్రత్యేకించి చెప్పడం మాత్రమేగాక; మనం ఎలా కావలసియుందో ఆయన మనకు చూపుతాడు. దేవుని కుమారుడైన యేసు క్రీస్తు యిలా అన్నాడు, "నన్ను పంపిన వాని చిత్తప్రకారమే చేయగోరుదునుగాని నా యిష్ట ప్రకారము చేయగోరను" (యోహాను 5:30బి). తన తండ్రి చిత్తాన్ని ఆయన స్థిరపరచడంలో ఆయనయందు దేవుని సన్మార్గంయొక్క గుణాతిశయాన్ని మనం చూస్తాం. గనుక, క్రీస్తు ప్రభువుయొక్క రూపానికి మార్చబడడానికి మనం మన దుర్మార్గతను విసర్జించి, ఆయన జీవితంయొక్క పవిత్రతను మన బ్రతుకులలో కనుపరచుదాం. విశ్వాసము, మారుమనస్సులతో బాప్తిస్మమందు "క్రీస్తును మనం ధరించు" కున్నప్పుడు, మనం ఆయనతో కూడా సమాధి చేయబడినవారమై, కడుగబడి, నూతన జీవము పొంది నడుచుకొనడానికి లేపబడతాం (అపొ. 2:38; రోమా 6:3, 4; గలతీ. 3:26, 27). మన విశ్వాసం ద్వారా ఆయన కృపచేత దేవుడు మనలను ఏమి కావాలని కోరాడో అలా మార్చబడతాం (ఎఫెసీ. 2:8, 9).

## సత్యం అమలుపరచబడింది

క్రీస్తునందలి నూతన జీవితం బహు ముఖ్యమైనదైనా, ఈ పాఠములో మన అక్కర సన్మార్గపు జీవితం అనేదానిమీదనే. సన్మార్గంగా మనం ఎలా జీవించుతాం? జవాబు చిన్నదే: అనుదిన జీవితంలో దుర్మార్గపు ఆలోచనలను, ప్రవర్తనను విసర్జించి, సన్మార్గపు ప్రవర్తన అనుసరించుదాం. సన్మార్గమంటే ఏమి? మరియు దుర్మార్గమంటే ఏమి? గతంలో మనం కొన్ని సూత్రాలను చూచాం; యిప్పుడు, ప్రత్యేకమైన వాటిని చూద్దాం. ఏదియెలాగున్నా, అలా చేయడంలో, మనం అంశాన్ని పూర్తిగా చర్చించలేం. మనం

కేవలం "సరియైన" దిశను మాత్రమే సూచించుదాం.

మన దేవుడు సన్మార్గ సంబంధి. మన సన్మార్గపు బాధ్యతకు ఆయన పరిశుద్ధత ఆధారంగా ఉంది. ఇది తరచుగా ప్రత్యేకించి లేఖనాల్లో వ్యక్తపరచబడింది. చేయవద్దని చెప్పబడిన ఈ క్రింది విధులను గమనించు: హత్య చేయవద్దు (చంపవద్దు), వ్యభిచరింప వద్దు, దొంగిలవద్దు, అబద్ధసాక్ష్యము పలుకవద్దు, వికలాంగిగా చేయవద్దు, బలత్కారంగా స్త్రీని చెరపవద్దు, తల్లిదండ్రులకు హానిచేయవద్దు, అబద్ధమాడవద్దు, వంచనగా బ్రతుకవద్దు, వేశ్యావృత్తిలోగాని, జారత్వంలోగాని, పురుషసంయోగ ప్రవర్తన, చెడు మార్గమునకు త్రిప్పడం,[3] చేయవలెనని చెప్పబడిన ఈ క్రిందివాటిని గమనించు: కనికరం కలిగియుండు, సమధానంగా, ఉదారంగా, ప్రేమగా, నిష్కపటంగా, దయగా, జ్ఞానంగా, పవిత్రంగా, ఓర్పుగా, సాధువుగా, వినయంగా, గౌరవపదంగా ఉండు.[4] ఈ జాబితాలో ఉన్నవి సంపూర్ణమైనవి కావు, కాని అవి సరియైన మార్గాన్ని మనకు చూపుతాయి.

మన దేవుడు సన్మార్గ సంబంధి. ఆయన మనలను తన స్వరూపమందు చేసికొన్నాడు. సన్మార్గమంటే ఏదో ఆయన ప్రత్యేకించి చెప్పాడు. ఈ పాఠంలో మనం నేర్చుకున్నది (1) పరిపూర్ణమైన పరిశుద్ధుడగు దేవుడు ఉన్నాడంటే అర్థమేమి, (2) వారి దుర్మార్గాన్ని మిగిలిన పాపాలను విడిచిపెట్టే అవకాశాన్ని ఆయన తన పతనమైన జీవులకు ఎలా ప్రసాదించాడు, మరియు (3) సన్మార్గ జీవితాలను జీవించడానికి మనం సవాలు చేయబడ్డాం. కీర్తన రచయిత యిలా చెప్పాడు,

> యెహోవా చేసిన కార్యములను, పూర్వము జరిగిన నీ ఆశ్చర్య కార్యములను
> నేను మనస్సునకు తెచ్చుకొందును.
> నీ కార్యమంతయు నేను ధ్యానించుకొందును,
> నీ క్రియలను నేను ధ్యానించుకొందును.
> దేవా, నీ మార్గము పరిశుద్ధమైనది;
> దేవునివంటి మహా దేవుడు ఎక్కడ ఉన్నాడు?
> (కీర్తన. 77:11–13).

---

సూచనలు

[1]William Wordsworth, "Recollections of Early Childhood," in *Ode on the Imitations of Immortality,* lines 17-18. [2]F. LaGard Smith, *When Choice Becomes God* (Eugene, Ore.: Harvest House, 1990), 82-86. [3]నిర్గమ. 21:15; లేవీయ. 18:6–8, 23; 19:11, 29, 35; 20:13; 24:19, 20; ద్వితీయో. 5:17–20; 19:3ఎ; 22:25; 1 కొరింథీ. 6:18. [4]మత్తయి 5:7–9, 22, 28, 31, 39, 42–47; 6:1–4, 22, 23; 7:12, 24–27; 1 కొరింథీ. 7:10–16; గలతీ. 5:14, 22; ఎఫెసీ. 5:3–5, 32; 1 పేతురు 2:1, 11, 12; 3:16; 4:3, 4; 5:5, 6; 2 పేతురు 1:7.